'పట్టభద్రుల ఎమ్మెల్సీ' సమావేశం 24కు వాయిదా

బోనకల్లు, మే 20: పట్టభద్రుల ఎమ్మెల్సీ సన్నాహక సమావేశం ఈ నెల 24కు వాయిదా పడినట్లు బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి బిచ్చాల తిరుమల రావు సోమవారం తెలిపారు. వరంగల్ – నల్లగొండ – ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న ఏనుగుల రాకేశ్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ బోనకల్లు మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించాల్సిన గ్రాడ్యుయేట్లు, పార్టీ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశాన్ని అనివార్య కారణాల వల్ల వాయిదా వేసినట్లు చెప్పారు. దానిని ఈ నెల 24న నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సమావేశానికి మధిర నియోజకవర్గంలోని గ్రాడ్యుయేట్లు, బీఆర్ఎస్ అభిమానులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

సత్తుపల్లి, మే 20 : 33 కేవీ కుర్నవల్లి ఫీడర్‌లో మరమ్మతుల దృష్ట్యా కల్లూరు మండలం పెద్దకోరుకొండి, మిట్టపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో పెద్దకోరుకొండి, చెన్నూరు, రావికంపాడు, లింగాల, ఎర్రబోయినపల్లి, చిన్నకోరుకొండి, పోచారం, తెలగారం, మర్లపాడు, వెన్నవల్లి, తాళ్లూరు వెంకటాపురం, యజ్ఞనారాయణపురం, ఓబులరావుబంజర్, ముచ్చారం, విశ్వనాథపురం, పాయపూర్ గ్రామాల్లో మంగళవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ట్రాన్స్‌కో ఏఈ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు

రైతులకు విత్తనాలు అందజేస్తున్న ఏవో

కారేపల్లి, మే 20 : వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు 60శాతం రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలను అందజేస్తున్నట్లు ఏవో కర్నాటి ఉమామహేశ్వరరావు తెలిపారు. మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో సోమవారం రైతులకు విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పంట వేసే ముందు పచ్చిరొట్టను పెంచి నేలలో దున్నితే అధిక దిగుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సొసైటీ సీఈవో బొల్లు హన్మంతరావు, సొసైటీ, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-2** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **మిట్టకోలు క్రిష్ణ**, S/o : **సత్యనారాయణ, వయస్సు** : 39 సం||లు, వృత్తి : వ్యాపారం, **నివాసం** : ఇ.నెం. 20-7-149, శ్రీరాంనగర్, శ్రీరాంహిల్స్ ఎదురుగా, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలో, ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్, చింతకాని మండలం, బస్వాపురం గ్రామ పంచాయితీ పరిధిలో గల బస్వాపురం గ్రామ రెవిన్యూ సర్వే నెం. 240/అ మిం.లే. ప్లాటు నెం. 14, విస్తీర్ణం 240-00 చ||గ|| లేక తత్సమానం 200-67 చ||మీ||, **డాక్యుమెంట్ నెం.8046/2019** గల స్థిరాస్తికి హద్దులు : **తూర్పు**: 30-0 అడుగుల వెడల్పు గల రోడ్డు, **పడమర** : ప్లాటు నెం. 7, **ఉత్తరం** : ప్లాటు నెం. 13, **దక్షిణం** : ప్లాటు నెం. 15

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **షేక్ మహబూబ్‌బీ**, W/o : **సోందు, వయస్సు** : 36 సం||లు, వృత్తి : గృహిణి, **నివాసం** : ఇ.నెం. 5-7-143/1, చెరువుబజార్, ఖమ్మం పట్టణం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా అశ్వారావుపేట రిజిస్ట్రారు మరియు ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రారు వారి పరిధిలోని, ఖమ్మం రెవిన్యూ జిల్లా, ముదిగొండ రెవిన్యూ మండల పరిధిలోని, వెంకటాపురం గ్రామ పంచాయితీ పరిధిలోని, వెంకటాపురం రెవిన్యూ గ్రామములోని, సర్వే నెం. 129/ఆ2 మింజుమలె, ఏ వార్డునకు చెందనటువంటి, నివేశన ఖాళీ స్థలము, ప్లాటు నెంబర్లు : 25 & 26 (size of the eacch plot : 54' x 25')= విస్తీర్ణం : 300.00 చ||గ|| లేక తత్సమానం : 250.83 చ||మీ||, **డాక్యుమెంట్ నెం.7292/2012** గల విక్రయాస్తికి సరి హద్దులు : **తూర్పు**: 30 అడుగుల వెడల్పు గల ప్రపోజుడ్ రోడ్డు, **పడమర** : ప్లాటు నెంబర్లు : 14 మరియు 15, **ఉత్తరం** : ప్లాటు నెం. 24, **దక్షిణం** : ప్లాటు నెం. 27

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **దామెర్ల యశోద**, W/o : **బాబు, (తండ్రి : మోదుగు ముత్తయ్య), వయస్సు** : 46 సం||లు, **నివాసం** : నారాయణపురం, బోనకల్ మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా, మధిర సబ్ రిజిస్ట్రారు వారి పరిధి, బోనకల్ మండలం, తూటికుంట్ల గ్రామ పంచాయితీ, తూటికుంట్ల గ్రామములో గల 199.19 చ||గ|| విస్తీర్ణముగా గల స్థిరాస్తి నివేశన స్థలము, మరియు ఇట్టి స్థలములో గల ఇ.నెం. 1-56 (అసెస్మెంట్ నెం. 58)గా గల ఇంటి యొక్క ఆర్.సి.సి. కట్టుబడి విస్తీర్ణము 202.06 చ||అ|| ఎ.సి.సి. కట్టుబడి విస్తీర్ణము 186.81 చ||అ||, టాయిలెట్స్ ఎ.సి.సి. కట్టుబడి విస్తీర్ణము 38.25 చ||అ||, ఇట్టి ఇంటికి గల కట్టుబడులు, వగైరాలతో సహా **డాక్యుమెంట్ నెం.991/2024** గల ఆస్తికి హద్దులు : **తూర్పు**: గ్రామ పంచాయితీ రోడ్డు, **దక్షిణము** : పగిడిపల్లి కృష్ణ గారి ఇల్లు, **పడమర** : కంచర్ల ఆదామ్ గారి ఇల్లు, **ఉత్తరం** : పగిడిపల్లి వెంకటేశ్వర్లు గారి ఇల్లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మరిపెడ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బానోతు కౌసల్య**, W/o : **వీరన్న, వయస్సు**: 38 సం||లు, వృత్తి : గృహిణి, **నివాసం** : సంధ్య తండ గ్రామము, గైగొల్లపల్లి, కూసుమంచి మండలము, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా, కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలోని, కూసుమంచి మండలము, గైగొళ్ళపల్లి రెవిన్యూ సంధ్యతండా గ్రామపంచాయితీ పరిధిలో నందు గల R.C.C. గృహము నెం. 2-57/1, విస్తీర్ణం 366.66 చ||గ||లు = 306.57 చ||మీ||, Assesment No. 453, R.C.C. Roof House including Toilets : 839.32 Sq.fts, A.C. Sheet Roof House 111.89 Sq.fts, నందు శానిటరీ ఫిట్టింగ్స్ గల **డాక్యుమెంట్ నెం.1174/2024** అట్టి స్థిరాస్తికి సరి హద్దులు : **తూర్పు**: G.P. Road & Open Place of B.Kishan, **పడమర** : Open Place of B.Redya, **ఉత్తరం** : Open Place of Others, **దక్షిణం** : Open Place of Others.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

నిరుద్యోగులకు సువర్ణావకాశం
★Training and Placements ...
BPO మరియు Software Companies లో నిష్ణాతులైన 15 సం|| ల అనుభవం కలిగిన ఫ్యాకల్టీ చేత ట్రైనింగ్ ఇచ్చి ప్లేస్మెంట్ చూపించబడును. వివరాలకు సంప్రదించండి ||. 7731948028
KMM

WANTED
jobs Apply Now!
★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327714-All

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

13.5 అడుగులకు తగ్గిన పాలేరు నీటిమట్టం

మరో 15 రోజుల తరువాత మళ్లీ డెడ్ స్టోరేజీకి చేరే ప్రమాదం

జూన్ మొదటి వారంలో నాగార్జున సాగర్ నీటి వదిలే అవకాశం

13.5 అడుగుల వద్ద పాలేరు జలాశయ నీటిమట్టం

కూసుమంచి, మే 20: ఖమ్మంతోపాటు సూర్యాపేట, ఉమ్మడి వరంగల్ జిల్లాలకు మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందించే పాలేరు రిజర్వాయర్ నీటిమట్టం క్రమంగా తగ్గుతోంది. అంతకుముందు డెడ్ స్టోరేజీకి చేరిన పాలేరు నీటిమట్టం.. ఏప్రిల్ 8 వరకు సాగర్ నుంచి నీటిని వదలడంతో 19 అడుగులకు పెరిగింది అప్పటి నుంచి ప్రతి రోజూ మిషన్ భగరథకు మాత్రమే తాగునీరు అందిస్తున్నారు. క్రమంగా నీటిమట్టం తగ్గుతూ సోమవారం నాటికి 13.5 అడుగులకు చేరుకుంది. పాలేరు జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 23 అడుగులు. నిల్వ సామర్థ్యం 2.558 టీఎంసీలు. అయితే ప్రస్తుతం పాలేరులో 1.212 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయి. రోజుకు మిషన్ భగీరథ ద్వారా 135.45 క్యూసెక్కుల నీటిని వినియోగిస్తున్నారు. మరో 15 రోజుల తరువాత మళ్లీ పాలేరు డెడ్ స్టోరేజీకి చేరనుంది అయితే కృష్ణా రివర్ బోర్డు తెలంగాణకు తాగునీటి వాటా కేటాయించడంతో మళ్లీ నాగార్జున సాగర్ నుంచి జూన్ మొదటి వారంలో తాగు నీటి అవసరాల కోసం నీటిని పాలేరు వదిలే అవకాశం ఉంది. కాగా, రిజర్వాయర్ ప్రాంతంలో నీటి చోరీ జరుగకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. లిఫ్టులకు విద్యుత్ సరఫరాను తొలగించి సాగర్ నుంచి పాలేరు వరకు ఎక్కడా ఎత్తిపోతల పని చేయకుండా జాగ్రత్తలు చేపట్టారు.

'డిగ్రీలో సైన్స్ గ్రూపులను సద్వినియోగం చేసుకోండి'

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న కళాశాల సిబ్బంది, అల్యుమినీ సభ్యులు

మధిర, మే 20: మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైన్స్ గ్రూపులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ఏఎల్ఎన్ శాస్త్రి కోరారు. కళాశాలకు ఇటీవల సైన్స్ గ్రూపులు మంజూరై ఈ విద్యాసంవత్సరం నుంచి అందుబాటులోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బందితోపాటు అల్యుమినీ అనే స్వచ్ఛంద సంస్థ సభ్యుల ఆధ్వర్యంలో కళాశాలలో ప్రవేశాలు, సైన్స్ గ్రూపుల బ్రోచర్‌ను సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభమైనట్లు తెలిపారు. నూతనంగా సైన్స్ గ్రూపులు మంజూరైన సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల అడ్మిషన్ల ప్రచారం కోసం అల్యుమినీ అధ్యక్షుడు అశోక్‌బాబు రూ.5 వేలను వితరణగా అందజేసినట్లు చెప్పారు. అల్యుమినీ సభ్యులు, కళాశాల బాధ్యులు ఎం.అశోక్‌బాబు, పీ.బాలస్వామి, సీహెచ్ రాము, కే.రవి కుమార్, జీ.అరుణ, ఎస్.ఇందిర, వీరన్న, ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గుర్తింపులేని విద్యాసంస్థల్లో విద్యార్థులను చేర్చుకోవడం నేరం

మండల విద్యాశాఖాధికారి రాములు

సత్తుపల్లి టౌన్, మే 20 : ప్రభుత్వ గుర్తింపు లేని విద్యాసంస్థల్లో విద్యార్థులను చేర్పితే భవిష్యత్‌లో ఆ విద్యార్థులకు జరిగే నష్టానికి వారి తల్లిదండ్రులే బాధ్యత వహించాల్సి వస్తుందని మండల విద్యాశాఖాధికారి రాములు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలో బస్టాండ్ ఎదురుగా బొంతు అశ్లేషవీధిలోని శ్రీచైతన్య స్కూల్‌కు ప్రభుత్వ గుర్తింపు లేదనే విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు గమనించాలన్నారు. గుర్తింపులేని విద్యాసంస్థలు కరపత్రాలు పంచడం, ప్రచారం చేయడం, అడ్మిషన్లు తీసుకోవడం చట్టరీత్యా నేరమని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫీజులు చెల్లించి అడ్మీషన్లు తీసుకుంటే ఆ తర్వాత జరిగే నష్టానికి తల్లిదండ్రులు బాధ్యత వహించాలని తెలిపారు.

కేరళ పర్యటనకు డీసీసీబీ పాలకవర్గం

కేరళ కోఆపరేటివ్ బ్యాంకు అధికారులతో డీసీసీబీ పాలకవర్గం సభ్యుల సమావేశం

ఖమ్మం వ్యవసాయం, మే 20: నాబార్డు, తెలంగాణ సహకార బ్యాంకు ఆధ్వర్యంలో ఖమ్మం డీసీసీబీ పాలకవర్గం చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఐదు రోజుల పర్యటన నిమిత్తం సోమవారం కేరళకు చేరుకున్నారు. కేరళ చేరుకున్న డీసీసీబీ డైరెక్టర్లు సోమవారం ఆ రాష్ర్టంలోని మున్నారు కోఆపరేటివ్ బ్యాంకును సందర్శించారు. అక్కడ బ్యాంకు అమలు చేస్తున్న రుణ పథకాలు, సహకార రంగంలో రెండంచెల విధానం, హెచ్ ఆర్ పాలసీలు తదితర అంశాలపై అక్కడి అధికారులు పాలకవర్గం సభ్యులకు అవగాహన కల్పించినట్లు చైర్మన్ దొండపాటి తెలిపారు. కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు ఐలూరి వెంకటేశ్వరరెడ్డి, కృష్ణయ్య, చావా వేణు, మేకల మల్లిబాబు యాదవ్, నిర్మల పుల్లారావు, బోబోలు లక్ష్మణ్‌రావు, జనగం కోటేశ్వరరావు, పేరంబత్తిని ప్రసాద్, నూకల సైదులు, కోరం జానకిరావు,మోదుగు పుల్లారావు, పోగ్రాం కోఆర్డినేటర్లుగా డీజీఎం కిరణ్, ఏజీఎం క్రిష్ణమోహన్ ఉన్నారు.

పాఠశాలల పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

అదనపు కలెక్టర్ సత్యప్రకాశ్

పాఠశాలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ సత్యప్రకాశ్

సత్తుపల్లి, మే 20 : పాఠశాలల పునఃప్రారంభం అయ్యే సమయం దగ్గరపడుతుందని, ఈ సందర్భంగా పాఠశాలల పనులను త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించేలా తీర్చిదిద్దాలని జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రకాష్ అన్నారు. సోమవారం ఆయన మండల పరిధిలోని ఆదర్శ పాఠశాలలుగా ఎంపికైన రేజర్ల, కిష్టారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను పరిశీలించారు. పాఠశాలల్లో జరుగుతున్న పనులను ఆయన పర్యవేక్షించి అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. త్వరితగతిన పనులు పూర్తిచేయాలని, పాఠశాలల ప్రారంభంనాటికి పూర్తిస్థాయిలో పనులు చేసి పాఠశాలలను సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. ఆయన వెంట ఎంఈవో రాములు, ఎంపీడీవో నాగేశ్వరరావు, ఎంపీవో కృష్ణ, ఆర్‌అండ్‌బీ జేఈ నాగేశ్వరరావు, ఆయా పాఠశాలల హెచ్ఎంలు ఉన్నారు.

జాతీయ ప్రాజెక్టుల పూర్తికి సత్వర చర్యలు

కలెక్టర్లకు సూచించిన కేంద్ర కేబినెట్ కార్యదర్శి

మాట్లాడుతున్న కలెక్టర్ వీపీ గౌతమ్

మామిళ్లగూడెం, మే 20: జాతీయ ప్రాజెక్టుల పూర్తికి సత్వర చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు కేంద్ర క్యాబినెట్ కార్యదర్శి రాజీవ్ సూచించారు. ఆయన సోమవారం ఢిల్లీ నుంచి తెలంగాణలోని కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జాతీయ ప్రాజెక్టుల నిర్మాణ పురోగతిపై సమీక్షించారు. తెలంగాణలోని జాతీయ ప్రాజెక్టులకు భూసేకరణను వేగవంతం చేయాలన్నారు. విజయవాడ నుంచి కాజీపేట వరకు మూడవ రైల్వే లైన్ ఏర్పాటు పనులకు ఆటంకంగా మారిన సమస్యలను పరిష్కరించాలన్నారు. ఖమ్మం నగరం నర్తకి థియేటర్, మధ్య గేట్, బుర్హాన్‌పురం, మల్లెమడుగు వద్ద రహదారి రిలొకేషన్ పనులు చేయాలన్నారు. ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్ట్ స్టేజ్-2 భూసేకరణ సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు. దీనికి సంబంధించి ప్రిలిమినరీ నోటిఫికేషన్ జారీ చేయాలన్నారు. నాగ్‌పూర్- అమరావతి జాతీయ రహదారికి జేఎంఎస్ సర్వే పూర్తి చేయాలన్నారు. జులై మాసాంతానికి పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఖమ్మం కలెక్టరేట్ నుంచి కలెక్టర్ వీపీ గౌతమ్, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఎస్డీసీ రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో గణేష్, ఏడీ (సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్) శ్రీనివాసులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మీనన్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్.స్వామి తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ ఫలితాల్లో 'మిస్ట్' విద్యార్థుల ప్రతిభ

సత్తుపల్లి టౌన్, మే 20 : 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించిన విడుదలైన ఫలితాల్లో మిస్ట్ కళాశాల పాలిటెక్నిక్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ చలసాని హరికృష్ణ సోమవారం తెలిపారు. 2వ సెమిస్టర్ ఫలితాల్లో ఈఈఈ నుంచి ఉదయ్‌గణేష్ 9.47/10, సీఎస్‌సీ నుంచి కె.సాయి రామలక్ష్మి ప్రత్యూష 9.87/10, ఎం.హర్షిత 9.87/10, బి.రామ విద్య 9.73/10, షేక్ యాసిన్ 9.6/10, షేక్ జరీనా 9.6/10, 4వ సెమిస్టర్‌లో సీఎస్‌సీ నుంచి పి.రజని 9.73, ఎం.సాయివెంకటలక్ష్మి ప్రత్యూష 9.6, పి.గణేష్ 9.6, ఎన్.హర్షిత 9.47, మైనింగ్‌లో షేక్ సోయబ్ అస్లామ్ 9.2, సివిల్ విభాగంలో ఎస్.సూర్యప్రకాష్ 8.53, కె.కావేరి 8.27, ఈసీఈ నుంచి జె.స్పందన 8.8, ఎం.హిమరత్నం 8.53, ఆర్.దివ్య 8.27, పి.అరుణ్ 8.27, ఈఈఈ నుంచి పి.అరవింద్ 8.67, 5వ సెమిస్టర్‌లో మైనింగ్ నుంచి వినయ్‌బాబు 7.68, ఎం.దీక్షిత్ 7.47, కె.కల్యాణ్ 7.26, సివిల్‌లో పి.సాయి ప్రదీప్ 6.95, జి.నాగభవాని 6.74, ఎం.కౌశిక్ 6.42, 6వ సెమిస్టర్‌లో ఈసీఈ నుంచి కె.నందిని 9.29, పి.సత్యలత 9.21, సీహెచ్.రాము 9.16, ఈఈఈ నుంచి షేక్ అస్లామ్ పాషా 9.24, ఎస్.శ్రీకర్ 9.06, పి.భరత్‌కుమార్ 9.0, మెకానికల్ నుంచి ఎం.జాన్ బాబు 7.35, కె.భరద్వాజా 6.55, ఎండి.సాధిక్‌పాషా 6.38 పాయింట్లు సాధించినట్లు తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రిన్సిపాల్ హరికృష్ణతోపాటూ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, చైర్మన్ కంచర్ల సత్యనారాయణ, డిప్లమా డీన్ ఎంవి.రామచందర్‌రావు, ఇంజినీరింగ్ డీన్ జాకీర్‌హుస్సేన్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

పిడుగుపాటుకు పశువులు మృతి

సత్తుపల్లి/పెనుబల్లి, మే 20 : పిడుగుపాటుకు దుక్కిటెద్దు, ఆవు మృతిచెందిన ఘటన కల్లూరు మండలం పెద్దకోరుకొండిలో ఆదివారం చోటుచేసుకున్నది. పెద్దకోరుకొండి గ్రామంలో రైతు వినుకొండ దానియేలుకు చెందిన దుక్కిటెద్దు, రావికంపాడు గ్రామానికి చెందిన మరో రైతుకు చెందిన ఆవు పిడుగుపాటుకు మృత్యువాతకు గురికావడంతో బాధిత రైతులు భారీ నష్టం వాటిల్లిందని వాపోతున్నారు. వెన్నవల్లిలోని మామిడితోటలో వ్యవసాయ పనుల్లో ఉండగా దుక్కిటెద్దు, ఆవు పిడుగుపాటుకు మృతిచెందాయని బాధిత రైతులు తెలిపారు. మృతిచెందిన వాటి విలువ రూ.1.50లక్షలు ఉంటుందని, తమకు ప్రభుత్వం న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

విద్యుదాఘాతంతో పాడి గేదెలు మృతి

వైరాటౌన్, మే 20 : వైరా రిజర్వాయర్ ఆనకట్ట సమీపంలో విద్యుత్ స్థంభం వద్ద ఎర్త్ వైర్ తగిలి రెండు పాడి గేదెలు మృతి చెందాయి. మున్సిపాలిటీ పరిధిలో ద్వారకానగర్‌కి చెందిన రాచబంటి పద్మ అనే రైతుకు రూ.1.50లక్షలు ఆస్తి నష్టం కలిగింది. అధికారుల నిర్లక్ష్యం వల్లనే గేదెలు మృతి చెందాయని, ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు.

గుండెపోటుతో యువకుడు మృతి

చింతకాని, మే 20: గుండెపోటుతో యువకుడు మృతిచెందిన ఘటన మండలంలోని నాగులవంచ రైల్వేకాలనీ గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. రైల్వేకాలనీ గ్రామానికి చెందిన కోపూరి నాగార్జున (30) సోమవారం ఉదయం నుంచి అదే గ్రామంలో క్రికెట్ ఆడ్డాడు. మధ్యాహ్నం ఇంటికి వెళ్లాడు. మరో గంట తర్వాత గుండెనొప్పి అంటూ కుప్పకూలాడు. వెంటనే గ్రామస్తుల సాయంతో కుటుంబసభ్యులు ఓ ప్రైవేటు వాహనంలో ఖమ్మం తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. మృతిడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. అతడి భౌతికకాయాన్ని జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, మాజీ సర్పంచ్ పరిటాల యలమంద, బీఆర్ఎస్ నాయకులు, గ్రామపెద్దలు సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.

విద్యార్థులకు నగదు పురస్కారాలు

కొణిజర్ల, మే 20 : మండలంలోని పెద్దగోపతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2023-24 విద్యాసంవత్సరం పదోతరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సోమవారం నగదు బహుమతులు అందజేశారు. 9.2 జీపీఏ సాధించి మండల ద్వితీయ స్థానంలో నిలిచిన రాయల స్రవంతికి రూ.30 వేలు, 8.3 జీపీఏ సాధించి ద్వితీయ స్థానం సాధించిన గుండ్ల నిఖిత, మర్రి వర్షిణీలకు రూ.12,500 ను గ్రామానికి చెందిన హుందాయ్ యాజమాన్యం కేశా సుభాచంద్రబోసు, కేశా శారద కుమారుడు కేశా శ్రీకాంత్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం ఎండీ.ఇస్మాయిల్, ఎంపీడీవో వడ్డే రమాదేవి, మాజీ సర్పంచ్‌లు వడ్డే నారాయణరావు, నర్సయ్య, డానియేలు, గ్రామపెద్దలు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు రంజాన్, నరసింహారావు, వీ.రమణ, వనమా శైలజ, భాగ్యలక్ష్మీ, అంజనాదేవి, జుజ్జూరి రవి, రాంబాబు, మైబు పాల్గొన్నారు.

తలసేమియా పిల్లల కోసం రక్తదానం

ఖమ్మం రూరల్, మే 20: తలసేమియా పిల్లల కోసం జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు రక్తదాన శిబిరం నిర్వహించారు. మండలంలోని గుర్రాలపాడు అభయటౌన్‌షిప్‌లో సోమవారం నిర్వహించిన ఈ మెగా రక్తదానశిబిరానికి ప్రముఖ వైద్యుడు కూరపాటి ప్రదీప్ ఆధ్వర్యంలో వైద్య గ్య సిబ్బంది రక్తం సేకరించారు. సుమారు 60 మంది యువకులు రక్తదానం చేశారు.

మధిరలో టంగుటూరి ప్రకాశం వర్ధంతి సభ

మధిర, మే 20: మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశంపంతులు వర్ధంతి సభ సోమవారం మధిరలో నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ బాధ్యులంతా కలిసి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు జంగా నరసింహారెడ్డి, షేక్ జానీ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమంలో టంగుటూరి పోరాటాన్ని గురించి, ఆయన జైలు శిక్ష అనుభవించిన విషయాన్ని గురించి గుర్తుచేశారు. అసోసియేషన్ బాధ్యులు పాల్గొన్నారు.

హార్వెస్ట్‌లో ముగిసిన సమ్మర్ క్యాంపు

ముగింపు వేడుకల్లో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న చైర్‌పర్సన్

ఖమ్మం ఎడ్యుకేషన్, మే 20: నగరంలోని హార్వెస్ట్ విద్యా సంస్థలకు చెందిన స్ప్రింగ్ లీఫ్, టెండర్ రూట్స్ పాఠశాలల్లో నిర్వహించిన సమ్మర్ క్యాంప్ వేడుకలు సోమవారం ముగిశాయి. ముగింపు వేడుకల్లో విద్యాసంస్థల చైర్‌పర్సన్ డాక్టర్ వై నాగమణి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతీ ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సమ్మర్ క్యాంపు చిన్నారులకు మంచి ఉపయోగాన్ని చేకూర్చిందన్నారు. వేసవిలో పిల్లలు టీవీలు, సెల్‌ఫోన్‌లకు సమయాన్ని కేటాయించకుండా పిల్లలకు ఉపయోగపడే సంగీతం, ఈత, చేతివ్రాత, స్కేటింగ్, ఈత వంటి అంశాల్లో శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో హార్వెస్ట్ గ్రూప్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పోపూరి రవిమారుత్, ప్రిన్సిపాల్ రామసహాయం పార్వతిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిమ్‌లో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

జిమ్‌లో వ్యాయామం చేస్తున్న ఆర్ఎస్పీ

ఖమ్మం సిటీ, మే 20: నగరంలోని ఇల్లెందు క్రాస్‌రోడ్ సమీపాన ఉన్న క్లాసిక్ జిమ్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సోమవారం వ్యాయామం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జిల్లాకు విచ్చేసిన సంగతి తెలిసిందే. పర్యటనలో భాగంగా ఆర్ఎస్పీ వేకువ జామునే జిమ్‌కు వెళ్లారు. జిమ్‌కు వచ్చిన వారితో కాసేపు ముచ్చటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఖమ్మంలో జిమ్ వాతావరణం చాలా బాగుందని, అత్యాధునిక పరికరాలు అందుబాటులో ఉండడం మంచి విశేషమని వ్యాఖ్యానించారు. అద్భుతమైన సౌకర్యాలను నగర ప్రజలకు పరిచయం చేశారని జిమ్ నిర్వాహకులు మనోజ్‌కుమార్, నగీనాకు అభినందనలు తెలిపారు.

సాంబమూర్తికి అభినందనల వెల్లువ

ఖమ్మం సిటీ, మే 20: ఒలింపిక్ సంఘం సంయుక్త కార్యదర్శిగా ఎన్నికైన ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నీస్ అసోసియేషన్ కార్యదర్శి ఓలేటి సాంబమూర్తికి అభినందనలు వెల్లువెత్తాయి. క్రీడా రంగానికి ఎనలేని సేవలు అందిస్తున్న ఆయన్ను టీటీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాలసాని విజయకుమార్ సోమవారం పటేల్ స్టేడియంలో ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టేబుల్ టెన్నీస్ విభాగాన్ని ఉన్నత స్థానంలోకి తీసుకెళుతున్నారని, ఉమ్మడి జిల్లా క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా విశేష కృషి కనబరుస్తారని అన్నారు. ఆయనతోపాటు జిల్లా యువజన, క్రీడల అధికారి టీ సునీల్‌రెడ్డి, టీటీ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షుడు కొండా శ్రీధర్, డాక్టర్ కూరపాటి ప్రదీప్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ సుమంత్, రాయల్ సతీష్‌బాబు, ఉపేందర్, కామేశ్వరి, చలపతిరావు, రెడ్డి సాయి, దుగ్గినేని చంద్రశేఖర్ సాంబమూర్తికి అభినందనలు తెలిపారు.

నాగులవంచ యువకుడికి బంగారు పతకం

చింతకాని, మే 20: 1600 మీటర్ల పరుగు పందెం అంశంలో మండలంలోని ఓ యువకుడికి బంగారు పతకం లభించింది. నాగులవంచ గ్రామానికి చెందిన చెట్టిపోగు సింహాద్రి అనే యువకుడు సైన్యంలో కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన అగ్నివీర్‌కు ఎంపికై శిక్షణ పొందుతున్నాడు. ఈ క్రమంలో దేశ రాజధాని న్యూఢిల్లీలో ఫిట్ ఇండియా ఫెడరేషన్ అసోసియేషన్ నిర్వహించిన జాతీయస్థాయి పరుగుపందెంలో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచాడు. దీంతో నిర్వాహకులు అతడికి బంగారు పతకం, షీల్డ్ ప్రదానం చేశారు. నాగులవంచ ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో విద్యనభ్యసించి జాతీయస్థాయిలో బంగారుపతకం సాధించిన సింహాద్రిని గ్రామపెద్దలు, అధికారులు అభినంధించారు.

వైరాలో దైవ సేవకుల సమావేశం

వైరాటౌన్, మే 20 : వైరా ఫాస్టర్స్ అండ్ ఇవాంజలిస్ట్ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ ఫాస్టర్ తెల్లూరి మార్క్ ఇంటి వద్ద సోమవారం దైవసేవకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫెలోషిప్ ముఖ్యులు మాట్లాడుతూ.. ఫెలోషిప్ పేద సేవకుల సంక్షమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఫెలోషిప్‌ను ఎలా ముందుకు నడిపించాలి అనే విషయాలు చర్చించారు. రాష్ట్రంలో ఉన్న క్రైస్తవులందరూ ఐక్యంగా ఉండాలని కోరారు. అనంతరం రాష్ట్రంలో ప్రతి గ్రామాల్లో బరియల్ గ్రౌండ్స్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో ఫెలోషిప్ అధ్యక్షులు బి.స్టీవెన్, ఉపాధ్యక్షులు మోదుగు వినోద్‌కుమార్, కార్యదర్శి సురేష్, ట్రెజరర్ రూపస్‌బాబు, అజరయ్య, సుధాకర్, యెహేస్కేల్, స్టీవెన్, ఇశ్రాయేల్, కోర్నెలి, భాస్కర్, సైమన్ పాల్గొన్నారు.

శరీరదానానికి 'నాగేంద్రమణి'అంగీకారం

మధిర, మే 20: తన మరణానంతరం తన నేత్రాలను కార్నియా అంధులకు చూపు నిమిత్తం, తన దేహాన్ని వైద్యశాలలో విద్యాబోధన నిమిత్తం దానం ఇచ్చేందుకు నాగేంద్ర ఐటీఐ అధినేత్రి వాసిరెడ్డి నాగేంద్రమణి అంగీకారం తెలిపింది. ఒకవేళ తన మరణం బ్రెయిన్ డెడ్ వల్ల సంభవిస్తే తన అవయవాలను అవసరమైన వారికి అమర్చివారికి పునర్జీవితాన్ని కల్పించాలని కోరారు. ఈ మేరకు తన దానపత్రాన్ని అమెరికాలో నివసిస్తున్న తన కుమార్తె పాటిబండ్ల నాగశ్రీలక్ష్మి, అల్లుడు మిథున్ అనుమతితో తెలంగాణ నేత్ర అవయవ, శరీర దాతల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాధవరపు నాగేశ్వరరావుకు సోమవారం మధిరలో అందజేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఎర్రుపాలెం, మే 20: ఎర్రుపాలెంలోని హనుమాన్ టెంపుల్, ఎన్టీఆర్ కాలనీల్లో నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు దృష్ట్యా మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏఈ అనూష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎర్రుపాలెం రింగ్‌సెంటర్, ప్రజ్ఞా స్కూల్ రోడ్డు, ఎన్టీఆర్‌కాలనీ, రెడ్డిపాలెం, కేజీబీవీ స్కూల్, గురుకుల, పోలీస్‌స్టేషన్, హనుమాన్‌టెంపుల్, మంగాపేటబజార్లలో సరఫరా నిలిపివేస్తున్నామన్నారు.

ఆరుగురిపై చీటింగ్ కేసు

ఖమ్మం మామిళ్లగూడెం, మే 20 : నకిలీ డాక్యుమెంట్లతో పలువురి ప్లాట్లను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించినందుకు టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడితోపాటు మరో ఐదుగురిపై టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం కేసు నమోదైంది. సీఐ బాలకృష్ణ కథనం మేరకు.. విజయనగర్ కాలనీలో ఉన్న బాణాల శ్రీదేవితోపాటు మరికొంత మందికి చెందిన ప్లాట్లను నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి తనతో పాటు తనకు అనుకూలమైన వారిపై రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఈ వ్యవహారం బయట పడడంతో బాధితులు ఖమ్మం టూటౌన్‌లో ఫిర్యాదు చేయగా, నకిలీ డాక్యుమెంట్లు తయారు చేసి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయడానికి సహకరించిన అసిస్టెంట్ సబ్ రిజిస్ట్రార్ మోహిద్ ఆలీతో పాటు షేక్ అఫ్జల్‌హసన్, షేక్ మైబు, నౌషద్‌ఖాన్, షేక్ షహీబా సుల్తానా, రావులపల్లి రవిపై చీటింగ్ కేసు నమోదు చేశారు. ప్రస్తుతం నిందితులు అంతా పరారీలో ఉన్నట్లు సీఐ తెలిపారు.